# ద్రావిడ విశ్వవిద్యాలయం

## యు.జి.సి. రెండు రోజుల జాతీయ సదస్సు

## తెలుగు కథా వికాసం – సామాజిక ఉద్యమాలు

## మార్చి 1, 2 (శుక్ర, శనివారం) 2019

---

## సదస్సు లక్ష్యం

సహృదయ సాహిత్య అభిమానులకు స్వాగతం!

ద్రావిడ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ విశిష్టమై – సాహిత్య పరిశోధన కేంద్రంగా కొనసాగుతుంది. ఆధునిక వాఙ్మయ సూచికలు, ఆధునిక కథా సాహిత్య విమర్శ క్షేత్రంలో నూతన దిశల ఆవిష్కారం చేస్తుంది. సంప్రదాయ, ఆధునిక క్షేత్రంలో సరికొత్త విశ్లేషణ, కావ్యాలను, సిద్ధాంతాలను శాస్త్ర దృష్టిలో విజ్ఞాన సర్వస్వ దృష్టితో అధ్యయనం చేయటం, మహిళా సాహిత్య అధ్యయనం, స్త్రీవాద, దళితవాద, సామాజిక విమర్శ సిద్ధాంత పరికరాలను పెంపొందించటంం, దేశీయ గాథలు పరిశీలించటం, స్థానికంగా, పొరుగు రాష్ట్రాల సాహిత్య, సాంస్కృతిక జీవన శైలుల్ని అధ్యయనం, పరిశోధనలు చేయటం, జానపద ధోరణుల మూలులను అన్వేషించటం, ప్రాగూప దృష్టితో విచారించటం ఇలా ఎన్నో మార్గాలు. ఇక్కడ అధ్యయనాధ్యపనలలో కొత్త వెలుగులు సంతరించుకొంటున్నాయి.

తెలుగు సాహిత్య అధ్యయనంలో సామాజిక ఉద్యమాల ప్రభావ ప్రాభవాలు ఎంత ప్రగాఢంగా వున్నాయో ఆధునిక సాహిత్య క్షేత్రంలో కృషి చేస్తున్న వారికి తెలియని విషయం కాదు. అయినా అన్ని రకాల ఉద్యమాలను ఒక వేదిక మీదకు తీసుకురావటం, వాటిని ఒక గ్రంథంగా ప్రచురించటం కథా సాహిత్య క్రమవివాస పరిణామ చరిత్రను పునర్మూల్యాంకనం చేయడం సాంద్రత, సాహిత్యాభిలాషులు, విద్యార్థుల మనసులో ఒక విశిష్టమైన ముద్ర వేయగలుగుతుందని భావిస్తున్నాం.

ఇటీవల తెలుగు సాహిత్యాధ్యాయనంలో ప్రాంతీయ సాహిత్య వికాస ప్రాధాన్యత పెరుగుతుంది. ఆ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలోని ప్రాంతీయ కథా సాహిత్యంపై పత్ర సమర్పణతోపాటు చర్చా కార్యక్రమం కూడా ప్రత్యేక సెషన్‌గా (విభాగం) ఏర్పాటు చేయడం జరిగింది.

**సదస్సు అంశాలు:**

1. తెలుగు కథా వికాసం – సంఘ సంస్కరణోద్యమం.
2. తెలుగు కథా వికాసం – జాతీయోద్యమం.
3. తెలుగు కథా వికాసం – అభ్యుదయోద్యమం.
4. తెలుగు కథా వికాసం – విప్లవోద్యమం.
5. తెలుగు కథా వికాసం – స్త్రీవాదోద్యమం.
6. తెలుగు కథా వికాసం – దళిత వాదోద్యమం.
7. తెలుగు కథా వికాసం – దళిత స్త్రీవాదోద్యమం.
8. తెలుగు కథా వికాసం – బి.సి.వాద చైతన్యం.
9. తెలుగు కథా వికాసం – మైనారిటీ వాద చైతన్యం.
10. తెలుగు కథా వికాసం – గిరిజనోద్యమం.
11. తెలుగు కథా వికాసం – ప్రాంతీయ అస్తిత్వ చైతన్యం – ఉద్యమం.
12. తెలుగు కథా వికాసం – ఉత్తరాంధ్ర అస్తిత్వ చైతన్యం – ఉద్యమం.
13. తెలుగు కథా వికాసం – రాయలసీమ అస్తిత్వ చైతన్యం – ఉద్యమం.
14. తెలుగు కథా వికాసం – తెలంగాణా అస్తిత్వ చైతన్యం – ఉద్యమం.

పై అంశాలపై ఆసక్తిగల పరిశోధకులు ఫిబ్రవరి 25వ తేదీ లోపల తమ పత్రాన్ని ముందుగానే పంపినట్లైతేనే సదస్సులో పాల్గొనే అవకాశం వుంటుంది. చరవాణి ద్వారా ముందుగా నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ రుసం అధ్యాపకులకు 1000/– పరిశోధక విద్యార్థులకు రూ.500/– పత్ర సమర్పకులు తమ పత్రాలను అను 7.0లో డి.టి.పి. చేసి. పి.డి.ఎఫ్ మరియు పేజ్‌మేకర్ ఫైలును kinnerasreedevi65@gmail.comకు పంపించాలి. విలువైన పత్రాలను ISBN లో ప్రచురించదలిచాం.

**ఉత్తర ప్రత్యుత్తరాలకు: ఆచార్య కిన్నెర శ్రీదేవి**

**చరవాణి: 9949774460, 9441404080,**

**6309346008**